ఆకట్టుకున్న అక్షర భరతనాట్య ప్రదర్శన



హైదరాబాద్ సిటీ, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): అక్షర తన తొలి భరతనాట్య ప్రదర్శనతోనే ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్నారు. నర్తకి, నాట్యగురువు డాక్టర్ రాజేశ్వరి సాయినాథ్ వైష్ణవి నాట్య సెంటర్ ఆధ్వర్యంలో ఆమె శిష్యురాలైన అక్షర సోమవారం రవీంద్రభారతి ఆడిటోరియంలో భరతనాట్య ఆరంగేట్రం చేశారు. అక్షర భరత నాట్య ప్రదర్శనను వీక్షించిన కిమ్స్ ఆస్పత్రుల గ్రూప్ ఫౌండర్ చైర్మన్, డాక్టర్. బొల్లినేని భాస్కరరావు, రాష్ట్ర ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ డాక్టర్. కె.ఇలంభారతి ఆమెను అభినందించారు. ఈ కార్యక్రమంలో అక్షర తండ్రి, సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ వైద్యనిపుణులు డాక్టర్. జి.పార్థసారథి, పలువురు వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

బల్కంపేట ఎల్లమ్మ ఆలయ హుండీల ఆదాయం రూ.85,14, 092 లక్షలు

అమీర్‌పేట, ఆగస్టు 5(ఆంధ్రజ్యోతి): బల్కంపేట ఎల్లమ్మ ఆలయం హుండీలను సోమవారం లెక్కించారు. 47 రోజులకు సంబంధించి 18 హుండీల ద్వారా ఆదాయం రూ. 85,14,092 లక్షలు వచ్చినట్లు ఆలయం ఈవో క్రిష్ణ తెలిపారు. జనరల్ హుండీలలో నోట్లు రూ. 81,16,115 కాగా నాణేలు రూ. 2,58,850 వీటితో కలుపుని అన్నదానం హుండీలో రూ. 1,39,127 లక్షలు వచ్చాయి. 133 యూఎస్ డాలర్స్, 10 సింగపూర్ డాలర్స్, 25 యూఏఈ దిరమ్స్, 5 ఆస్ట్రేలియా, 10 స్కాట్‌లాండ్, 1 మలేషియన్ రింగిట్, 100 ఓమెన్ బైసా, 10 చైనా యువాన్‌లు వచ్చాయి. దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ శ్రీదేవి పర్యవేక్షణలో ఉదయం 10 గంటలకు ప్రారంభమైన లెక్కింపు సాయంత్రం 6గంటలకు ముగిసింది. ఈ కార్యక్రమంలో చైర్మన్ సాయిబాబా గౌడ్, సుపరింటెండెంట్ రమేష్, సికింద్రాబాద్, బల్కంపేట అర్చక, సిబ్బంది పాల్గొన్నారు.



అవార్డులు అందుకున్న చేనేత కళాకారులతో ప్రతినిధులు

ఘనంగా అంతర్జాతీయ చేనేత దినోత్సవం

మాదాపూర్, ఆగస్టు 5(ఆంధ్రజ్యోతి): మాదాపూర్‌లోని శిల్పారామంలో డెవలప్‌మెంట్ కమిషనర్ ఫర్ హ్యాండ్‌లూమ్స్, మినిస్ట్రీ ఆఫ్ టెక్స్‌టైల్స్, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో డైరెక్టర్ అండ్ రీజినల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫీసర్ డాక్టర్ అరుణ్‌కుమార్ పర్యవేక్షణలో సోమవారం జాతీయ చేనేత దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శిల్పారామం స్పెషల్ ఆఫీసర్ జి.కిషన్‌రావు, పద్మశ్రీ అవార్డు గ్రహీత గజం గోవర్ధన్, పద్మశ్రీ గజంఅంజయ్య ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా 20మంది కళాకారులను నేషనల్ అవార్డులతో సత్కరించారు. చేనేత కార్మికులను ప్రోత్సహించేందుకు శిల్పారామం ఎప్పుడూ ముందుంటుందని కిషన్‌రావు అన్నారు.

తాగునీటి పైప్‌లైన్ పనులు ప్రారంభం

ఎర్రగడ్డ, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): ఎర్రగడ్డలోని ఆనంద్‌నగర్ కాలనీలో తాగునీటి పైప్‌లైన్ నిర్మాణ పనులను సోమవారం వాటర్ వర్క్స్ అధికారులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు సంజీవ, వివిధ పార్టీల నాయకులు రవి గౌడ్, మోసిన్ ఖురేషి, జావేద్, కృష్ణకుమార్, బాలకృష్ణ, రాజు, మహావిష్ణు, వాటర్ వర్క్స్ అధికారులు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న వాసుదేవనాయుడు

వాటర్‌బోర్డు ఫైనాన్స్ డైరెక్టర్ స్వచ్ఛంద ఉద్యోగ విరమణ

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 5(ఆంధ్రజ్యోతి): వాటర్‌బోర్డు ఫైనాన్స్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న వాసుదేవనాయుడు స్వచ్ఛంద ఉద్యోగ విరమణ పొందారు. అసిస్టెంట్ ఫైనాన్స్ మేనేజర్‌గా బోర్డులో నియామకమైన ఆయన జీఎంగా, సీజీఎంగా బాధ్యతలు నిర్వర్తించి.. చివరికి ఫైనాన్స్ విభాగానికి డైరెక్టర్‌గా సేవలందించారు. దాదాపు 35ఏళ్ల పాటు పని చేసిన ఆయన స్వచ్ఛందంగా ఉద్యోగ విరమణ పొందారు. ఖైరతాబాద్‌లోని వాటర్‌బోర్డు ప్రధాన కార్యాలయంలో సోమవారం వాసుదేవనాయుడుకు వీడ్కోలు కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వాసుదేవనాయుడును ఉద్యోగులు, సిబ్బంది శాలువాలు, బొకేలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ప్రాజెక్టు డైరెక్టర్-2 సుదర్శన్, ఫైనాన్స్ వింగ్ సీజీఎం చంద్రజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

సనత్ సూపర్ సెంచరీ.. భారతీయ విద్యాభవన్ గెలుపు



హైదరాబాద్: హైదరాబాద్ క్రికెట్ సంఘం ఆధ్వర్యంలో మొయినాబాద్‌లో ఎస్‌కేఆర్ వ్యాలీ గ్రౌండ్‌లో నిర్వహించిన వన్డే లీగ్ మ్యాచ్‌లో భారతీయ విద్యాభవన్ 254 పరుగుల భారీ తేడాతో అక్షర ఇంటర్నేషనల్ స్కూల్‌పై గెలిచింది. మొదట బ్యాటింగ్‌కు దిగిన విద్యాభవన్ జట్టు.. సనత్ మల్లాది (124 బంతుల్లో 9 ఫోర్లతో 124) సూపర్ సెంచరీతో సత్తా చాటడంతో నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్లకు 325 పరుగుల భారీ స్కోరు చేసింది. ఛేదనలో అక్షర జట్టు.. ప్రత్యర్థి బౌలింగ్ ధాటికి 16.3 ఓవర్లలోనే 71 పరుగులకే కుప్పకూలింది. సాయి ఆదిత్య 3, ఇషాన్ 2 వికెట్లు తీశారు.

● పాఠశాలకు కంప్యూటర్ల వితరణ



సనత్‌నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు యూత్ ఫర్ సేవ (వైఏఎఫ్) ప్రతినిధులు రూ.95 వేల విలువ చేసే కంప్యూటర్లను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా యూత్ ఫర్ సేవ సభ్యులకు పాఠశాల ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు

- సనత్‌నగర్, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి)

● పరామర్శ



టీడీపీ జూబ్లీహిల్స్ డివిజన్ అధ్యక్షుడు సలీం సోదరుడు మసీఫ్ అనారోగ్యంతో సోమవారం మృతి చెందడంతో ఆ పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు అరవింద్‌కుమార్‌గౌడ్, ఖైరతాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి శ్రీనివాస్‌నాయుడు అతని నివాసానికి వెళ్లి పరామర్శించారు.

-బంజారాహిల్స్, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి)

● సంతకాల సేకరణ



ఎస్పీఆర్ హిల్స్ నుంచి బోరబండ సైట్-3 వరకు ఆర్టీసీ సిటీ బస్సులు తిప్పాలని ప్రయాణికుల నుంచి సోమవారం సంతకాల సేకరిస్తున్న సీపీఎం జూబ్లీహిల్స్ జోన్ నాయకులు టి.సాయిశేషగిరిరావు, నాయకులు చంద్రశేఖర్ రావు, రాపర్తి అశోక్, సోమేష్, యాదగిరి తదితరులు

- బోరబండ, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి)

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

పంజాగుట్ట, ఆగస్టు 5(ఆంధ్రజ్యోతి): పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని వెంగళరావునగర్ డివిజన్ కార్పొరేటర్ దేదీప్య సూచించారు. సోమవారం జవహర్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలో జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు జీహెచ్ఎంసీ సర్కిల్ 19 డీఎంసీ సేవ ఇస్లావత్, ఈఈ రాజ్‌కుమార్, డీఈఈ మల్లికార్జున్‌లతో కలిసి మొక్కలను పంపిణీ చేశారు. అనంతరం మసీద్‌గడ్డలో రహదారులపై పేరుకుపోయిన చెత్త, మట్టి కుప్పలను తొలగించారు. కార్యక్రమాల్లో ఏఈ అవినాష్, ఇన్‌చార్జి అలీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

● ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దేదీప్య, జీహెచ్ఎంసీ సర్కిల్-19 డీఎంసీ సేవ ఇస్లావత్, ఈఈ రాజ్‌కుమార్, అధికారులు పాల్గొన్నారు.



ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మొక్కలు పంపిణీ చేసిన కార్పొరేటర్ దేదీప్య, డీఎంసీ సేవ ఇస్లావత్



స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమంపై కళాకారులతో ర్యాలీ నిర్వహిస్తున్న కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్, డిప్యూటీ కమిషనర్ ఇస్లావత్

ఖైరతాబాద్‌లో

ఖైరతాబాద్, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): ఖైరతాబాద్‌లోని మునిసిపల్ మైదానంలో స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమాన్ని కార్పొరేటర్ విజయారెడ్డి, సర్కిల్ 17 ఉప కమిషనర్ జగన్‌తో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రతి ఇంట్లోంచి చెత్తను స్వచ్ఛ రిక్షా కార్మికులకు అందజేయాలని సూచించారు. రోడ్లపై చెత్త వేయొద్దని సూచించారు. వీధుల్లోకి చెత్తను సేకరించే వారు రాకపోతే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో వైద్య విభాగం, ఎంటమాలజీ, యూసీడీ విభాగాల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



ఖైరతాబాద్‌లో కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న కార్పొరేటర్ విజయారెడ్డి, డీసీ జగన్ తదితరులు

బోరబండ, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): బస్తీలన్నీ పచ్చని చెట్లతో నిండి పోవాలని కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్ అన్నారు. సోమవారం స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా బోరబండలో జానపద కళాకారులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్, సర్కిల్-19 డిప్యూటీ కమిషనర్ సేవ ఇస్లావత్ ఆధ్వర్యంలో సిబ్బంది మొక్కలు నాటి, ఇంటింటికీ తిరిగి మొక్కలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో అధికారులు ఈఈ రాజ్‌కుమార్, ఏఈ భరత్, సూపర్‌వైజర్ విజయ్‌కుమార్‌తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సోమాజిగూడలో నిర్వహించిన ర్యాలీలో కార్పొరేటర్ వనం సంగీతయాదవ్, జీహెచ్ఎంసీ అధికారులు

- బేగంపేట, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి)

ఘనంగా నల్లపోచమ్మ బోనాల ఉత్సవాలు



బోనాల ఉత్సవాల్లో ప్రముఖులకు, శివశక్తులకు అవార్డులను అందజేస్తున్న మల్లేష్



తొట్టెల ఊరేగింపులో పాల్గొన్న జూబ్లీహిల్స్ బీజేపీ ఇన్‌చార్జి లంకల దీపక్‌రెడ్డి

ఎర్రగడ్డ, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): ఎర్రగడ్డలోని కోహినూర్ మహాలక్ష్మి గ్లాస్ ఫ్యాక్టరీ ప్రాంతంలో ఉన్న నల్ల పోచమ్మ దేవాలయంలో సోమవారం బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా తొట్టెల, ఘటాల ఊరేగింపు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖులను, శిక్తులను దేవాలయ కమిటీ ఫౌండర్ చైర్మన్ గంటా మల్లేష్ సన్మానించి అవార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ వైస్ చైర్మన్ ఏ.వెంకటేష్, అధ్యక్షుడు శీలం రాజకుమార్ గంగపుత్ర, ఉపాధ్యక్షుడు శ్రీశైలం, రవీందర్, ప్రధాన కార్యదర్శి గంటా శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శులు రఘు, శ్రీనివాస్, కథలయ్య, రాజేష్, నర్సింగ్ రావు, గణేష్, కోశాధికారి దయానంద్, కార్యనిర్వాహక కార్యదర్శి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

వెంకటగిరిలో తొట్టెల ఊరేగింపు

యూసుఫ్‌గూడ, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): వెంకటగిరిలో పెద్దమ్మ తల్లి అసోసియేషన్ ఆధ్వర్యంలో బీజేపీ నగర నాయకులు బరిగెల జ్ఞానేశ్వర్, యూత్ సభ్యులు నిఖిల్, వంశీ, నితిన్, వినయ్‌లు వెంకటగిరి వీధులలో తొట్టెల ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. పోతురాజు వీరంగంతో తొట్టెల ఊరేగింపు అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఇన్‌చార్జి లంకల దీపక్‌రెడ్డి, నాయకులు కుంబాల గంగరాజు, ప్రేమ్‌కుమార్, పులిరామ్, బడుగు సతీష్, తాతా రవి తదితరులు పాల్గొన్నారు.

18న గంగ తెప్పోత్సవ శోభాయాత్ర

ఖైరతాబాద్, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రవ్యాప్తంగా గంగపుత్రులందరూ కలిసి నగరంలో నిర్వహించే గంగ తెప్పోత్సవ శోభాయాత్ర ఈనెల 18న నిర్వహిస్తున్నట్లు తెప్పోత్సవ కమిటీ చైర్మన్ మల్కు మహేందర్‌బాబు తెలిపారు. ఈ కార్యక్రమ పోస్టర్లతో పాటు బ్రోచర్లను ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మహేందర్‌బాబు మాట్లాడుతూ ఈనెల 18న ఉదయం 11 గంటలకు ఖైరతాబాద్ ఏడుగుళ్ల దేవాలయం నుంచి హుస్సేన్‌సాగర్ గంగమ్మ దేవాలయం వరకు భారీ శోభాయాత్ర నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ శోభాయాత్రలో 508 మంది మహిళలు బోనాలతో ఆట పాటలతో పాల్గొంటారని తెలిపారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో మత్స్య పారిశ్రామిక సహకార సొసైటీ సమాఖ్య చైర్మన్ మెట్టు సాయి కుమార్, ఉత్సవ కమిటీ ప్రతినిధులు పూస నరసింహ, మంగళపల్లి రాజు, భైరు బాబురావు, జగదీష్, లింగం తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే దానం నాగేందర్, చైర్మన్ మహేందర్ బాబు

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

అమీర్‌పేట, ఆగస్టు 5(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ సూచించారు. సోమవారం అమీర్‌పేటలోని జీహెచ్ఎంసీ గ్రౌండ్‌లో మూడు రోజుల పాటు నిర్వహించనున్న తలసాని శంకర్‌యాదవ్ స్మారక క్రికెట్ పోటీలను తలసాని ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ముందుగా శంకర్‌యాదవ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తలసాని బ్యాట్ పట్టి క్రికెట్ ఆడి పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శేషుకుమారి, డివజన్ అధ్యక్షుడు హన్మంతరావు, నాయకులు కూతురు నర్సింహ, వనం శ్రీనివాస్, కట్ట బలరాం, నిర్వాహకులు సచిన్ తదితరులు పాల్గొన్నారు.



క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న తలసాని శ్రీనివాస్‌యాదవ్

'విద్యార్థులు పరిశోధనాత్మక కోణంలో ఆలోచించాలి'

ఖైరతాబాద్, ఆగస్టు 5(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు పరిశోధనాత్మక కోణంలో ఆలోచించాలని తెలంగాణ అకాడమీ ఆఫ్ సైన్స్ ప్రజ దాన కార్యదర్శి ఉస్మానియా యూనివర్సిటీ పూర్వ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ ఎస్.సత్యనారాయణ సూచించారు. సైఫాబాద్‌లోని పీజీ సైన్స్ కళాశాలలో రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో స్పెక్ట్రోస్కోపి అనాలసిస్- ఐఆర్, యూవీ, ఎన్ఎంఆర్, మాస్ స్పెక్ట్రోస్కోపి అనే అంశంపై ఒకరోజు జాతీయ సదస్సు జరిగింది. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు రసాయన శాస్త్రంలో ఐఆర్, యూవీ, ఎన్ఎంఆర్‌లను ఎందుకు ఉపయోగిస్తారనే విషయాన్ని తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సదస్సుకు రాయల్ సొసైటీ ఆఫ్ కెమిస్ట్రీ, లండన్, లోకల్ సెక్షన్ డెక్కన్ సంస్థలు సహకరించాయి. ఈ సదస్సులో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ లక్ష్మీనాయక్, ప్రతినిధులు డాక్టర్ నవనీత, కన్వీనర్ డాక్టర్ వాసవీ, డాక్టర్ జగదీశ్వర్, డాక్టర్ మంజరి, కోటేశ్వరరావు, అరవింద్ పాల్గొన్నారు.

డివైడర్‌ను ఢీకొన్న కారు

● సేఫ్టీ బెలూన్లు తెరుచుకోవడంతో తప్పిన ప్రమాదం

ఖైరతాబాద్ ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): కారు డివైడర్‌ను ఢీకొని ధ్వంసమైన సంఘటన సైఫాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. కారులోని సేఫ్టీ బెలూన్లు తెరుచుకోవడంతో అందులో ఉన్న నలుగురు యువకులు స్వల్ప గాయలతో బయటపడ్డారు. ఎస్ఐ పరమేశ్వరి తెలిపిన వివరాల ప్రకారం... సంతోష్‌నగర్, టోలిచౌకీకి చెందిన యువకులు అల్తాఫ్ (21), జావెద్ (21), అబురీకర్ (21), ముజాయిల్ (21) కారులో మాసబ్ ట్యాంక్ నుంచి సంతోష్‌నగర్‌కు ఆదివారం అర్ధరాత్రి వచ్చి భోజనం చేశారు. అనంతరం వేగంగా వెళ్తూ అదుపుతప్పి మింట్ కాంపౌండ్ మార్గంలో డివైడర్‌ను ఢీకొన్నారు. కారును స్వాధీనం చేసుకుని, కారు నడిపిన యువకుడిపై కోప్తా, 125 సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

షీటీమ్స్ అదుపులో 305మంది పోకిరీలు

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): బోనాల జాతరలో మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన 305మంది పోకిరీలను షీటీమ్స్ అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడ్డవారిలో 16 మంది మైనర్లు ఉన్నారు. పట్టుబడిన వారిలో 173 మందికి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించారు. మరో ఐదుగురిపై కేసులు నమోదు చేసి న్యాయస్థానంలో హాజరుపరచగా న్యాయమూర్తి వారికి 3 రోజుల జైలుశిక్షతోపాటు రూ.1050 జరిమానా విధించారు. మిగతా వారిని కూడా త్వరలోనే కోర్టులో హాజరుపరుచుతామని షీటీమ్స్ అధికారులు తెలిపారు. అంతేకాకుండా జూలైలో వచ్చిన 115 ఫిర్యాదులపై స్పందించిన షీటీమ్స్ పోలీసులు విచారణ ప్రారంభించారు. పెళ్లి పేరుతో లైంగికదాడి, మోసం, లైంగికదాడి వంటి నేరాల్లో 19 మందిపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. అందులో 4 పోక్సో కేసులు కూడా ఉన్నాయి. మరో 22 మందికి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించామని వివరించారు.

రాజ్యాంగబద్ధంగా న్యాయం చేయాలి

వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి



కలెక్టరేట్ వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ప్రతినిధులు

ఖైరతాబాద్, ఆగస్టు 5(ఆంధ్రజ్యోతి): ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును పునర్ పరిశీలించి రాజ్యాగ బద్ధగా న్యాయం చేయాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి డిమాండ్ చేసింది. సోమవారం పోరాట సమితి ఆధ్వర్యంలో హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్ వద్ద నిరసన తెలిపారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజావాణిలో అందజేశారు. ఈ సందర్భంగా చెన్నయ్య, రాంచందర్ మాట్లాడుతూ గతంలో ఐదుగురు న్యాయమూర్తులతో కూడిన ధర్మాసనం ఈవీ చిన్నయ్య కేసులో ఇచ్చిన తీర్పును పరిగణలోకి తీసుకోకుండా ఆరుగురు న్యాయమూర్తుల తీర్పు వెలువరించారన్నారు. తాము ఈ విషయమై రాష్ట్రపతిని కలిసి తీర్పుపై 11 మంది న్యాయమూర్తుల ధర్మాసనంతో పునర్ సమీక్షించాలని కోరతామని తెలిపారు. నిరసన ప్రదర్శనలో పోరాట సమితి ప్రతినిధులు సుధీర్ కుమార్, దాసరి భాస్కర్, నగేష్, గుడిమల్లె వినోద్‌కుమార్, చేతన, నవీన్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

పంజాగుట్ట, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): బంజారాహిల్స్ ఏడీఈ పరిధిలోని పలు ప్రాంతాల్లో మంగళవారం విద్యుత్ సరఫరా ఉండదని ఏడీఈ శ్రీనివాస్ తెలిపారు. 11కేవీ బీఎస్ఎన్ఎల్ ఫీడర్ పరిధిలో ఉదయం 10.30 గంటల నుంచి 11.15 గంటల వరకు, 11కేవీ జూబ్లీహిల్స్ పీఎస్ ఫీడర్ పరిధిలో ఉదయం 11.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.15 గంటల వరకు, 11కేవీ టీవీ-5 ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 12.30 గంటల నుంచి 1.15 గంటల వరకు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని ఏడీఈ పేర్కొన్నారు.

ఆయుర్వేద కేంద్రాల్లో వృద్ధుల కోసం శిబిరాలు



రోగులకు మందులు పండ్లు పంపిణీ చేస్తున్న పరమేశ్వరనాయక్ తదితరులు

ఎర్రగడ్డ, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): జీరియాట్రిక్ క్యాంపు (వృద్ధాప్య వైద్య శిబిరం)లను రాష్ట్రంలోని అన్ని ఆయుర్వేద ఆరోగ్య కేంద్రాల్లో నిర్వహిస్తామని తెలంగాణ ఆయుష్ విభాగం అడిషనల్ డైరెక్టర్ పరమేశ్వర నాయక్ తెలిపారు. వృద్ధాప్యంలో వచ్చే దీర్ఘకాలిక వ్యాధులకు ఆయుర్వేదంలో అనేక రకాల చికిత్సలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. సోమవారం ఎర్రగడ్డలోని ఆయుర్వేద ఆస్పత్రిలో జీరియాట్రిక్ క్యాంప్‌ను నేషనల్ ఆయుష్ మిషన్ ఆధ్వర్యంలో ఆయుష్ విభాగం నిర్వహించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈక్యాంపులో 50 సంవత్సరాలు పైబడిన వారికి పరీక్షలు నిర్వహించి మందులు, పండ్లను పంపిణీ చేస్తామని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో యునాని విభాగం డైరెక్టర్ డాక్టర్ ఇఫ్తార్ మున్నీ, అడిషనల్ డైరెక్టర్ వసంతరావు, కళాశాల ప్రిన్సిపాల్, డాక్టర్ రమాదేవి, ఆస్పత్రి సూపరింటెండెంట్ మమతా కస్తూరి, వైద్యులు టి.సీతారాం, విశ్వరోజన దాస్, అశ్వక్ అహ్మద్, హిమబిందు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ విద్యే లక్ష్యం



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాసన్

పంజాగుట్ట, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ విద్యే లక్ష్యంగా అడుగులు వేస్తున్నట్లు అసోసియేషన్ ఆఫ్ 41 క్లబ్స్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు శ్రీనివాసన్ సరస్వతుల తెలిపారు. సోమవారం సోమాజిగూడలోని ఓ హోటల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో అసోసియేషన్ అంతర్జాతీయ సంబంధాల అధికారి వివేక్.ఎం, జాతీయ కోశాధికారి మధుబాబు, ప్రాంత చైర్మన్ సుమీత్ ముగ్లానిలతో కలిసి ఆయన వివరాలు వెల్లడించారు. కోటీ 50 లక్షల రూపాయల బడ్జెట్‌తో 1.50 లక్షల మంది విద్యార్థులకు డిజిటల్ విద్య ప్రాజెక్టు కింద లబ్ధి చేకూరనుందన్నారు. ఫ్రీడం త్రూ డిజిటల్ ఎడ్యుకేషన్ కింద 300 ప్రభుత్వ పాఠశాల్లోని తరగతి గదులను డిజిటల్ స్మార్ట్ క్లాస్ రూమ్‌లుగా మార్చేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. తెలంగాణలో 50 తరగతి గదులను డిజిటలైజ్ చేసేందుకు ప్రభుత్వంతో చర్చలు జరుపుతున్నామని ఆయన తెలిపారు. డిజిటల్ విద్య కింద హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్ సాధనాలు అందించనున్నామని ఆయన తెలిపారు.

ప్రైవేట్ వర్కింగ్ హాస్టళ్లలో పోలీసుల తనిఖీలు

పంజాగుట్ట, ఆగస్టు 5(ఆంధ్రజ్యోతి): నిబంధనలు పాటించని ప్రైవేట్ వర్కింగ్ హాస్టళ్లపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని పంజాగుట్ట ఏసీపీ ఎస్.మోహన్‌కుమార్ హెచ్చరించారు. పంజాగుట్ట పోలీసులు సోమవారం ప్రైవేట్ వర్కింగ్ హాస్టళ్లలో తనిఖీలు చెపట్టారు. ఇన్‌స్పెక్టర్ శోభన్, సిబ్బందితో కలిసి అమీర్‌పేటలోని హ్యాపీ హోమ్స్ బాయిస్ హాస్టల్, కావూరి మెన్స్ హాస్టల్‌లో తనిఖీలు చేశారు. గదుల్లో తనిఖీ చేసి అందులో ఉంటున్న వారి గురించి ఆరా తీశారు. హాస్టళ్లలో ఉండే వారి వివరాలతో కూడిన రిజిస్ట్రార్‌ను పరిశీలించారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకున్నారా, సెక్యూరిటీ గార్డ్ ఉన్నారా అనే తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏసీపీ ఎస్.మోహన్‌కుమార్ మాట్లాడారు. ఇటీవలి కాలంలో ప్రైవేట్ హాస్టళ్లలో విలువైన వస్తువులు చోరీకి గురవుతున్నాయని, ఘర్షణలు జరుగున్నాయని ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నాయని తెలిపారు. అమీర్‌పేటలోని ఓ హాస్టల్‌లో ప్రైవేట్ ఉపాధ్యాయుడి హత్య, తదితర విషయాలను దృష్టిలో పెట్టుకుని ప్రైవేట్ వర్కింగ్ హాస్టల్స్‌లో తనిఖీలు చేస్తున్నామని తెలిపారు. పంజాగుట్ట పోలీస్ సబ్ డివిజన్ పరిధిలోని పంజాగుట్ట, మధురానగర్ పోలీస్‌స్టేషన్‌ల పరిధిలో మొత్తం 235 వరకు ప్రైవేట్ హాస్టళ్లు ఉన్నాయని, ప్రతి హాస్టల్‌లో తనిఖీలు నిర్వహిస్తామని ఏసీపీ తెలిపారు.

యువకుడిపై పోక్సో కేసు నమోదు

బేగంపేట, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): ఒంటరిగా ఇంట్లో ఉన్న బాలికను బెదిరించి అత్యాచారానికి పాల్పడిన యువకుడిపై పోక్సో చట్టం కింద పోలీసులు కేసు నమోదు చేశారు. బేగంపేట ఇన్‌స్పెక్టర్ రామయ్య తెలిపిన వివరాల ప్రకారం... బేగంపేట ప్రాంతంలో నివసించే ఓ వ్యక్తి ఆదివారం సాయంత్రం ఇంట్లో తన కూతురు (15)ను ఒంటరిగా ఉంచి పనిమీద బయటకు వెళ్లాడు. తిరిగి ఇంటికి వచ్చి చూడగా తలుపు పెట్టి ఉంది. తలుపు తట్టినా తీయకపోవడంతో బలవంతంగా తలుపులు తెరిచాడు. ఇంట్లో నుంచి సోను(20) అనే యువకుడు తోసుకుంటూ బయటకు పరుగులు తీశాడు. ఏం జరిగిందని కూతురిని ఆరా తీయగా 'నా నోట్లో వస్త్రం కుక్కి, బయపెట్టి అత్యాచారానికి పాల్పడ్డాడు. విషయం ఎవరికైనా చెపితే చంపేస్తానని బెదిరించాడు' అని చెప్పింది. బాధితులు బేగంపేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. నిందితుడిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు. ప్రత్యేక టీం ఏర్పాటు చేసి నిందితుడి కోసం గాలిస్తున్నట్లు తెలిపారు.

ఇంటి అద్దె డబ్బుల కోసం ఘర్షణ

● గాయపడ్డ వృద్ధుడు చికిత్స పొందుతూ మృతి

అమీర్‌పేట, ఆగస్టు 5(ఆంధ్రజ్యోతి): సోదరుడి ఇంట్లో అద్దెకు ఉంటున్న వ్యక్తిని అద్దె డబ్బులు అడిగేందుకు వెళ్లగా జరిగిన గొడవలో కింద పడిపోయిన వృద్ధుడు చికిత్స పొందుతూ సోమవారం మృతిచెందాడు. ఎస్ఆర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన సంఘటనకు సంబంధించి ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. అమీర్‌పేట ధరంకరం రోడ్డులో ఉండే వెంకటేశ్వర్‌రావు(65) సోదరుడు సుబ్బారావుకు ప్రకృతి చికిత్సాలయం ఆస్పత్రి సమీపంలోని జేవీఆర్ అపార్ట్‌మెంట్‌లో రెండు ఫ్లాట్స్ ఉన్నాయి. 13 నెలల క్రితం న్యాయవాది నీలకంటేశ్వర్‌రావు ఒక ఫ్లాట్‌లో అద్దెకు దిగాడు. కొన్ని నెలల నుంచి అద్దె డబ్బులు ఇవ్వకపోగా ఇంటిని కూడా ఖాళీ చేయడం లేదు. దీంతో సుబ్బారావు రెండు రోజుల క్రితం విషయాన్ని వెంకటేశ్వర్‌రావుతో చెప్పడంతో మరో ముగ్గురు సోదరులు, ఇతర కుటుంబ సభ్యులు కలిసి అద్దెకు ఉంటున్న నీలకంటేశ్వర్‌రావు వద్దకు వెళ్లారు. అద్దె ఇవ్వకపోగా ఇంటిని ఎందుకు ఖాళీ చేయడం లేదని ప్రశ్నించారు. దీంతో ఇరువురి మధ్య మాటామాటా పెరిగి గొడవకు దారితీసింది. మాట్లాడుతుండగానే వెంకటేశ్వర్‌రావు కిందపడిపోయాడు. దీంతో కుడికాలు తుంటిఎముక విరిగింది. వెంటనే ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతుండగా ఆరోగ్య పరిస్థితి విషమించి మృతిచెందాడు. మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

ఆంధ్రజ్యోతి | ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి | ఎం.డి. రఫీక్ : 99854 00084, జి.అంజయ్య: 9985921364



క్రికెట్ ఆడి పోటీలను ప్రారంభిస్తున్న తలసాని శ్రీనివాస్‌యాదవ్

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

● ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

అమీర్‌పేట, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ సూచించారు. సోమవారం అమీర్‌పేటలోని జీహెచ్ఎంసీ గ్రౌండ్‌లో మూడు రోజుల పాటు నిర్వహించనున్న తలసాని శంకర్‌యాదవ్ స్మారక క్రికెట్ పోటీలను తలసాని ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ముందుగా శంకర్‌యాదవ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తలసాని బ్యాట్ పట్టి క్రికెట్ ఆడి పోటీలకు హాజరైన విద్యార్థులను ఉత్తేజపరిచారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శేషకుమారి, డివిజన్ అధ్యక్షుడు హన్మంతరావు, నాయకులు కూతురు నర్సింహ, వనం శ్రీనివాస్, కట్ట బలరాం, నిర్వాహకులు సచిన్ తదితరులు పాల్గొన్నారు.

బల్కంపేట ఎల్లమ్మ ఆలయ హుండీ ఆదాయం రూ, 85,14,092 లక్షలు

అమీర్‌పేట, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): బల్కంపేట ఎల్లమ్మ ఆలయం హుండీలను సోమవారం లెక్కించారు. 47 రోజులకు సంబంధించి 18 హుండీల ద్వారా ఆదాయం రూ, 85,14,092 లక్షలు వచ్చినట్లు ఆలయం ఈవో క్రిష్ణ తెలిపారు. జనరల్ హుండీలలో నోట్లు రూ, 81,16,115 కాగా నాణేలు రూ, 2,58,850 వీటితో కలుపుని అన్నదానం హుండీలో రూ, 1,39,127 లక్షలు వచ్చాయి. 133 యూఎస్ డాలర్స్, 10 సింగపూర్ డాలర్స్, 25 యూఏఈ దిరమ్స్ 5 ఆస్ట్రేలియా, 10 స్కాట్‌లాండ్, 1 మలేషియన్ రింగిట్, 100 ఓమెన్ బైసా, 10 చైనా యువాన్‌లు వచ్చాయి. దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ శ్రీదేవి పర్యవేక్షణలో ఉదయం 10 గంటలకు ప్రారంభమైన లెక్కింపు సాయంత్రం 6గంటలకు ముగిసింది. ఈ కార్యక్రమంలో చైర్మన్ సాయిబాబా గౌడ్, సుపరింటెండెంట్ రమేష్, సికింద్రాబాద్, బల్కంపేట అర్చక, సిబ్బంది పాల్గొన్నారు.

యువకుడిపై పోక్సో కేసు నమోదు

బేగంపేట, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): బాలికపై అత్యాచారానికి పాల్పడిన యువకుడిపై పోక్సో చట్టం కింద పోలీసులు కేసు నమోదు చేశారు. బేగంపేట ఇన్‌స్పెక్టర్ రామయ్య తెలిపిన వివరాల ప్రకారం... బేగంపేట ప్రాంతంలో నివసించే ఓ వ్యక్తి ఆదివారం సాయంత్రం ఇంట్లో తన కూతురు(15)ని ఒంటరిగా ఉంచి పనిమీద బయటకు వెళ్లాడు. తిరిగి ఇంటికి వచ్చి చూడగా తలుపు పెట్టి ఉంది. తలుపు తట్టినా తీయకపోవడంతో బలవంతంగా తలుపులు తెరిచాడు. ఇంట్లో నుంచి సోను(20) అనే యువకుడు తోసుకుంటూ బయటకు పరుగులు తీశాడు. ఏం జరిగిందని కూతురిని ఆరా తీయగా 'నా నోట్లో వస్త్రం కుక్కి, భయపెట్టి అత్యాచారానికి పాల్పడ్డాడు. విషయం ఎవరికైనా చెపితే చంపేస్తానని బెదిరించాడు' అని బాలిక చెప్పింది. బాధితులు బేగంపేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. నిందితుడిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు. ప్రత్యేక టీం ఏర్పాటు చేసి నిందితుడి కోసం గాలిస్తున్నట్లు తెలిపారు.

రైలు ఢీకొని వృద్ధుడి మృతి



సుధా జయరాంశెట్టి మృతదేహం

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి) : పట్టాలు దాటుతున్న ఓ వృద్ధుడిని రైలు ఢీకొనడంతో తీవ్ర గాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించిన సంఘటన సఫిల్‌గూడ రైల్వే స్టేషన్ సమీపంలో చోటుచేసుకుంది. సికింద్రాబాద్ రైల్వే హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం.. మల్కాజిగిరి ప్రాంతానికి చెందిన సుధా జయరాంశెట్టి(82) సోమవారం సఫిల్‌గూడ రైల్వేస్టేషన్ వద్ద రైలు పట్టాలు దాటుతున్న సమయంలో వేగంగా దూసుకవచ్చిన రైలు ఢీకొట్టడంతో, బలమైన గాయాలై పడి ఉన్నాడు. సమాచారం అందుకున్న స్థానికులు వెంటనే వైద్య పరీక్షల నిమిత్తం గాంధీ ఆస్పత్రిలో చేర్పించిన కొద్ది గంటలకే మృతి చెందాడని రైల్వే పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని గాంధీ మార్చురీకి తరలించారు. కేసు దర్యాప్తులో ఉంది.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

● ఏసీపీ సుబ్బయ్య

అడ్డగుట్ట, జూలై 5 (ఆంధ్రజ్యోతి) : చదువుకుంటున్న విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని నార్త్‌జోన్ గోపాలపురం ఏసీపీ సుబ్బయ్య సూచించారు. సోమవారం తుకారాంగేట్‌లోని షిరిడీ సాయిబాబా హైస్కూలులో నిర్వహించిన డ్రగ్సు నిర్మూలిద్దాం - సమాజాన్ని మేలకొలుపుదాం "కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ ఒకప్పుడు దేశ అభివృద్ధిలో ప్రముఖ ప్రాత పోషించిన యువత ఇప్పుడు డ్రగ్స్ మత్తు పదార్థాల మత్తులో ఊగిసలాడుతూ జీవితాన్ని నిర్వీర్యం చేసుకుంటున్నారన్నారు. అందమైన జీవితాన్ని సృష్టించుకోకుండా ఉన్నతమైన ఆశయాలకు ఎదగకుండా చెడు అలవాట్లకు మత్తుపదార్థాలకు బానిస అవుతూ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. విద్యార్థులు చదువుతో పాటు ఒకటి గుర్తుంచుకోవాలని డ్రగ్ మత్తు పదార్థాలకు ఎంత దూరం అంటే అంత మంచిదన్నారు. మత్తు పదార్థాలు క్రయవిక్రమాలు జరిపితే జైలుపాలవుతున్నారన్నారు. కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ శ్రీధర్, తుకారాంగేట్ ఎస్సై మాన్‌సింగ్‌లతో పాటు పలువురు ప్రజా సంఘం నాయకులు పాల్గొన్నారు.

వైన్స్ ఎదుట పార్క్‌చేసిన వాహనం చోరీ

బోయిన్‌పల్లి, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): మద్యం దుకాణం వద్ద పార్కుచేసిన ద్విచక్రవాహనం చోరీకి గురైంది. బోయిన్‌పల్లి ఎస్ఐ శివశంకర్ తెలిపిన వివరాల ప్రకారం హకీంపేట్‌కు చెందిన రాజేందర్ (44) డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. శనివారం రాజేందర్ పనిమీద సిక్‌విలేజ్‌కు వచ్చాడు. పని ముగించుకున్న అనంతరం అతను సిక్‌విలేజ్‌లోని ఎస్‌వి వైన్స్‌లో మద్యం సేవించాలనుకున్నాడు. ఈ క్రమంలోనే రాజేందర్ టిఎస్ 07 ఈటి 9430 నెంబరు గల ద్విచక్రవాహనాన్ని వైన్స్ దుకాణం వద్ద పార్కుచేసి లోపలికి వెళ్ళాడు. బయటకు వచ్చి చూసేసరికి ద్విచక్రవాహనం కనిపించలేదు. దీంతో బాధితుడి ఫిర్యాదు మేరకు సోమవారం కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

రేషన్ బియ్యం తరలిస్తున్న వ్యక్తి అరెస్టు

బోయిన్‌పల్లి, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): గుట్టుచప్పుడు కాకుండా తరలిస్తున్న పీడీఎస్ రేషన్ బియ్యాన్ని బోయిన్‌పల్లి పోలీసులు పట్టుకున్నారు. బోయిన్‌పల్లి ఎస్ఐ శివశంకర్ తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ మండలం బోర్లికి చెందిన షేక్ ముజబ్(31) సోమవారం బోయిన్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని వివిధ ప్రాంతాలలో 12 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని కొనుగోలుచేశాడు. అనంతరం కొనుగోలుచేసిన బియ్యాన్ని గుట్టుచప్పుడు కాకుండా ఏపీ 23 డబ్ల్యు9141 నెంబర్ గల తన తూఫాన్ వాహనంలో తరలిస్తున్నాడు. ఈ క్రమంలో సమాచారం తెలుసుకున్న పోలీసులు పోలీస్‌స్టేషన్‌కు సమీపంలో వాహనాన్ని అడ్డుకుని పరిశీలించగా వాహనంలో పీడీఎస్ రేషన్ బియ్యాన్ని తరలిస్తున్నట్లు గుర్తించారు. దీంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

సీసీనగర్ బస్తీ దవాఖానాను సందర్శించిన డీహెచ్ఎంఓ వెంకట్

పద్మారావునగర్, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): బన్సీలాల్‌పేట డివిజన్ పరిధిలోని చాచా నెహ్రూనగర్ బస్తీ దవాఖానాను స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకట్ సందర్శించారు. ఆస్పత్రి పరిసరాలను, ఫార్మసీ గదిని, రోగులు వేసిఉండు గదిని పరిశీలించారు. కేంద్ర వైద్యుడు డాక్టర్ రాజేశ్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. బస్తీదవాఖానాలో అందుతున్న సేవలను రోగుల ద్వారా తెలుసుకున్నారు. ఆస్పత్రి నిర్వహణ, రోగులకు అందుతున్న సేవల విషయమై డాక్టర్ రాజేష్‌ను అభినందించారు. లాలాపేట్ క్లస్టర్ ఎస్‌పీహెచ్‌ఓ డాక్టర్ జయశ్రీ పాల్గొన్నారు.



ఫలహార బండి ఊరేగింపును ప్రారంభించిన శాసనసభ్యుడు పద్మారావుగౌడ్



ఫలహార బండి ఊరేగింపులో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన సినీ హీరో పూరీ ఆకాష్ జగన్నాథ్



పలహారం బండ్లకు పూజలు చేస్తున్న టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కె.నరసింహన్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరవింద్

ఘనంగా ముగిసిన బాలంరాయి దండుమారమ్మ బోనాల జాతర

కంటోన్మెంట్‌తోపాటు జంటనగరాల్లో ప్రసిద్ధి చెందిన బాలంరాయి దండు మారమ్మ బోనాల జాతర ఘనంగా ముగిసింది. రెండు రోజుల జాతరలో భాగంగా సోమవారం సైతం భక్తులు విశేష సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి, అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తజనమండళ్లు, యువజన సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఫలహార బండ్ల ఊరేగింపు, పోతరాజుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. చాలా ఏళ్లుగా నిర్వహిస్తున్నట్టుగానే ఈ ఏడాది సైతం బాలంరాయికి చెందిన బి.ఎ.ప్రమోద్‌కుమార్, బి.ఎ.ప్రవీన్‌కుమార్‌ల ఆధ్వర్యంలో జరిగిన ఫలహార బండి ఊరేగింపు కనుల పండువగా సాగింది.

సికింద్రాబాద్, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ శాసనసభ్యుడు తీగుల్ల పద్మారావుగౌడ్ గుమ్మడికాయ కొట్టి ఫలహార బండి ఊరేగింపును ప్రారంభించారు. వర్ధమాన నటుడు, పూరీ ఆకాష్ జగన్నాథ్ ఫలహార బండి ఊరేగింపులో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. యువతీ యువకులు పూరీ ఆకాష్ జగన్నాథ్‌తో కరచాలనం చేయడానికి, సెల్ఫీలు దిగేందుకు ఉత్సాహంగా ముందుకు వచ్చారు. బాలంరాయి దండుమారమ్మ బోనాల జాతర, ఫలహార బండి ఊరేగింపులో పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు ఆకాష్ జగన్నాథ్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. పీసీసీ కార్యదర్శి ఆర్.లక్ష్మణ్ యాదవ్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ పాలకమండలి మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్, బోయినపల్లి మార్కెట్ మాజీ చైర్మన్ ముప్పిడి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరిలో..

తిరుమలగిరి : బొల్లారం డౌటన్ బజార్‌లోని భూలక్ష్మమ్మ దేవాలయం ఆషాఢమాసం బోనాల జాతర సోమవారం ఘనంగా ముగిసింది. అమ్మవారికి ఉదయం నుంచి సాయంత్రం వరకు నిర్వాహకులు పూజలు చేశారు. అమ్మవారికి అర్చన, అభిషేకం, కుంకుమార్చన లాంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భూలక్ష్మమ్మ అమ్మవారిని భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కే.నరసింహన్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శి అరవింద్ అమ్మవారిని దర్శించుకోవడంతో పాటు పలహారం బండ్లకు కూడా పూజలు చేశారు. పోలీసుల యంత్రాంగం కూడా భారీ బందోబస్తును ఏర్పాటు చేసింది.



ముత్యాలమ్మ, పోచమ్మ ఆలయంలో పోతరాజుల విన్యాసాలు

బౌద్ధనగర్‌లో..

బౌద్ధనగర్: సీతాఫల్‌మండి మేడిబావి ముత్యాలమ్మ, పోచమ్మ ఆలయంలో రెండో రోజు సోమవారం జాతర వేడుకలు ఘనంగా జరిగాయి. సికింద్రాబాద్ శాసనసభ్యుడు తీగుళ్ల పద్మారావుగౌడ్ ముత్యాలమ్మ, పోచమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. పోతురాజుల ఆలయంలో చేసిన విన్యాసాలు పలువురు భక్తులను ఆకట్టుకున్నాయి. ఆలయ చైర్మన్ పరికిబండ కళాప్రకాశ్, ఎమ్మెల్యే పద్మారావుగౌడ్‌ను ఘనంగా సత్కరించారు. మేడిబావిలో వివిధ ప్రాంతాల నుంచి ఫలహార బండ్లు, తొట్టెల ఉరేగింపులు ముత్యాలమ్మ, పోచమ్మ ఆలయానికి వచ్చి మొక్కులు చెల్లించుకున్నాయి. ఆలయకమిటీ సభ్యులు రాచమల్ల సంగీత్, పరికిబండ మోహన్, స్మామాట్ మల్లికార్జున్, కొండల్ వేంకటేశ్వరరావు, పొట్టి శ్రీను, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.



మారేడుపల్లి టీచర్స్ కాలనీ పార్క్‌లో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే శ్రీగణేష్, కార్పొరేటర్ కొంతం దీపిక



రాంగోపాల్‌పేట్ డివిజన్ పరిధిలో కార్పొరేటర్ చీర సుచిత్ర, డీసీ సమయ్య తదితరులు

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

వాడవాడలా 'స్వచ్ఛదనం - పచ్చదనం' ప్రారంభం



తార్నాకలోని నాగార్జున నగర్ కాలనీ పార్కులో మొక్కలను నాటుతున్న డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతశోభన్ రెడ్డి తదితరులు



సనత్‌నగర్ డివిజన్‌కు చెందిన 30 మందికి షాదీ ముబారక్, కల్యాణలక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్న తలసాని



బౌద్ధనగర్ జీహెచ్ఎంసీ కమ్యూనిటీహాలులో మొక్కలను పంపిణీ చేస్తున్న ఉపకమిషనర్ సుభాష్‌రావు, కార్పొరేటర్ కంది శైలజ

మారేడుపల్లి, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): మన ఇంటి పరసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కంటోన్మెంట్ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీగణేష్ సూచించారు. సోమవారం మోండా మార్కెట్ డివిజన్ పరిధిలోని ఈస్ట్ మారేడుపల్లి టీచర్స్ కాలనీ పార్క్‌లో స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే శ్రీగణేష్, డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కాలనీ, బస్తీవాసులకు వారు ఉచితంగా మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెలే శ్రీగణేష్ మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా ఇంటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు.

● జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతశోభన్ రెడ్డి సోమవారం సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ రవికిరణ్‌తో కలిసి తార్నాకలోని నాగార్జున నగర్ కాలనీ పార్కులో మొక్కలను నాటారు.

● ప్రతి ఒక్కరూ శుభ్రతను పాటించాలని రాంగోపాల్‌పేట్ కార్పొరేటర్ చీర సుచిత్ర అన్నారు. రాంగోపాల్‌పేట్ డివిజన్ పరిధిలోని నల్లగుట్ట, డీవీ కాలనీ, కృష్ణనగర్ కాలనీ, సింధీ కాలనీలో సోమవారం స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం నిర్వహించారు.

● రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని సోమవారం బౌద్ధనగర్ జీహెచ్ఎంసీ కమ్యూనిటీహాలులో సికింద్రాబాద్ సర్కిల్ ఉపకమిషనర్ సుభాష్‌రావు, స్థానిక కార్పొరేటర్ కందిశైలజాలు ప్రారంభించారు. బస్తీవాసులకు మొక్కలను పంపిణీ చేశారు.

● సీతాఫల్‌మండి డివిజన్‌లో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని స్థానిక కార్పొరేటర్ సామల హేమ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మైలార్‌గడ్డ, చిలకలగూడ, బడేమసీద్, కిందిబస్తీ, అన్నానగర్‌లో బస్తీవాసులకు స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంపై అవగాహన కల్పించారు.

నాగవల్లి ఎక్స్‌ప్రెస్ రైలులో గంజాయి పట్టివేత

● పోలీసుల అదుపులో బాలిక

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, జూలై 5 (ఆంధ్రజ్యోతి): ఒడిస్సా టు మహరాష్ట్రకు రైలులో గంజాయి సరఫరా చేస్తున్న మైనర్ బాలికను అదుపులోకి తీసుకోగా సూత్రధారులైన ఇద్దరు పరారయ్యారు. 14 కిలోల గంజాయి సరుకును పట్టుకున్న ఘటన సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో చోటుచేసుకుంది. సికింద్రాబాద్ రైల్వే ఇన్‌స్పెక్టర్ సాయి ఈశ్వర్‌గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో రైల్వే డీఎస్‌పీ జావీద్ ఆదేశాల మేరకు సోమవారం సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో ఆగి ఉన్న నాగవల్లి ఎక్స్‌ప్రెస్ రైలులో క్షుణ్ణంగా తనిఖీలు చేయగా బోగి ఏ7లో ఉన్న 14 కిలోల గంజాయి సరుకు ఉన్నట్లు సమాచారం రావడంతో పోలీసులను చూసిన కరన్ శశీరావు, దీపక్ శశిరావులు పారిపోగా బెర్తు వద్ద ఉన్న 17 ఏళ్ల మైనర్ బాలికను సికింద్రాబాద్ రైల్వే పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. గంజాయిని స్వాధీనం చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. గంజాయిని ఓడిస్సా నుంచి సికింద్రాబాద్ మీదుగా ముంబాయికి సరఫరా అవుతుందని విచారణలో వెల్లడైంది.

ఆదివాసి ఎరుకల జాతి సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకుంటా

● ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్

తార్నాక, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి) : ఆదివాసి ఎరుకల జాతి సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కారానికి చొరవ తీసుకుంటానని ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏకలవ్య కార్పొరేషన్‌కు చైర్మన్‌ను నియమించి విధివిధానాలను ఖరారు చేయాలని కోరుతూ సోమవారం ఎస్ఎస్‌యూఐ ఓయూ అధ్యక్షుడు మేడ శ్రీను ఆధ్వర్యంలో ఓయూ ఆర్ట్స్ కాలేజీ సెమినార్ హాల్‌లో ఏకలవ్య ఐక్యతా రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ మాట్లాడుతూ ఆదివాసి ఎరుకల జాతి సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని, అందులో భాగంగానే దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేకంగా ఏకలవ్య ఎరుకల కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆదివాసి ఎరుకల జాతి మిగిలిన సమస్యలను కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కారం దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీవైఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి రాములు, పి.వి రమణ, ఉషా కిరణ్, బదనాపురం రఘు, సుల్తాన్, యాదగిరి, కృష్ణ వల్లంగూడ రాజు, కూతాడి అర్జున్ రావు తదితరులు పాల్గొన్నారు.



ఆంధ్రజ్యోతి | ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి | ఎం.డి. రఫీక్ : 99854 00084, జి.అంజయ్య: 9985921364